హైదరాబాద్ వార్త

# క్లిక్ చేశారో..అంతేసంగతి ..!

-ఆఫర్లు అంటూ సోషల్ మీడియాలో ప్రకటనలు
-సెల్‌ఫోన్‌లకు సైతం వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా మెసేజ్‌లు
-లింకులు ఓపెన్ చేసి మీ సమాచారం పంపాలని వల
-వ్యక్తిగత, బ్యాంకు సమాచారం ఎంట్రీ చేయగానే డేటా చోరీ
-అనంతరం బ్యాంకు ఖాతాల్లో డబ్బులు మాయం
-ఇటీవల వరుసగా రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు
-అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న సైబర్ క్రైం పోలీసులు




**హైదరాబాద్, జనవరి 20 ,ప్రభాతవార్త:** "అమెజాన్‌లో బంపర్ ఆఫర్లు ..మీరు క్రెడిట్ కార్డు అఫర్ వచ్చింది..ఫ్లికార్డులో మీకు 70శాతం డిస్కంట్ , ఈయాప్‌లో వందశాతం క్యాష్‌బాక్ పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నా ..కొనుగోలు చేయాలన్నా ఈకింది లింక్ ఓపెన్ చేయండి " ఈక్రింద లింక్‌లో మీసమాచారం పొందుపరచండి "అంటూ ఇలా ప్రస్తుతం ఆయా కంపెనీలనుంచి కాకుండా సైబర్‌నేరగాళ్లనుంచి స్పామ్ మెసేజ్‌లు వస్తున్నాయి. పొరపాటున ఎవరైనా వాటిపై క్లిక్ చేస్తే ఆసెల్‌ఫోన్‌లోని సమస్త సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళిపోయి డబ్బులు కూడాపోగొట్టుకుంటున్నారు. తాజాగా ప్రపముఖ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫాం అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వ్యక్తి డీమార్ట్ ప్రకటన చూసి తన క్రెడిట్‌కార్డు వివరాలను ఆలోచించకుండా సైబర్ నేరగాళ్లకు చెప్పి రూ. 81 వేలు పోగొట్టుకున్న ఘటన హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం సైనిక్‌పురి అంబేడ్కర్ నగర్‌లో నివాసముంటున్న ప్రైవేటు ఉద్యోగి ఆదివారం (జనవరి 19న) మొబైల్‌లో ఇన్‌స్టాగ్రామ్ వాడుతూ డీమార్ట్ యాడ్ చూశాడు. కొన్ని వస్తువులు తక్కువధరకే వస్తున్నాయని సైబర్ నేరగాళ్లు ఆ ప్రకటనలో ఇచ్చారు. అదిచూసి ఆశపడిన అతను అందులోని కొన్ని వస్తువులను వెంటనే ఆర్డర్ పెట్టాడు. సైబర్ నేరగాళ్లు అతనికి ఫోన్ చేసి అందుకు సంబంధించిన క్రెడిట్ కార్డ్ వివరాలు చెబితే ఆర్డర్ పెట్టిన వస్తువులను పంపిస్తామని చెప్పారు. దీంతో అతను ఆలోచించకుండా క్రెడిట్ కార్డ్ వివరాలు చెప్పేశాడు. క్షణాల్లో అతని ఖాతా నుంచి రూ.81 వేలు కట్ అయ్యాయి. కొద్దిసేపు అనంతరం తాను మోసపోయానని గ్రహించి ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.?అలాగే ఇటీవల న్యూయిర్, సంక్రాంతి సంబరాల్లో ఆనందాలను ఆస్వాదించమంటూ లింకులు పంపి అమాయకుల జేబుకు చిల్లు పెట్టారు. ఖరీదైన హోటల్‌లో విందు వినోదాలంటూ, 50 శాతం రాయితీ అంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి కుటుంబానికి రూ.1.50 లక్షల టోపీ పెట్టారు. టెక్నాలజీని వినియోగించుకుని..టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలను దోచుకునేందుకు సైబర్ నేరగాళ్ల రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్నాళ్ల కిందటివరకు లాటరీ గెలుచుకున్నారని ,ఏటిఎం కార్డు అప్‌డేట్ చేయాలని ఫోన్‌లు చేసి బ్యాంకు ఖాతా నంబర్, ఏటిఎం కార్డు నంబర్, పిన్‌నెంబర్ వంటి సమాచారం సేకరించి నగదును కొల్లగొట్టేవారు. ఈతరహా మోసాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ నేరగాళ్లు కొత్త వ్యూహం అమలు చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ కలిగిఉన్నవారికి స్పామ్‌లో ఒకలింక్‌ను పంపిస్తున్నారు. ఆలింక్‌పై క్లిక్ చేయగానే వాట్సాప్ రంగు మారిపోతుంది, అత్యంత చౌకగా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులోకి వస్తాయని మెసేజ్ పంపిస్తున్నారు.నిజమేననుకుని ఎవరైనా పొరపాటున ఆతరహా లింక్‌పై క్లిక్ చేస్తే చాలా..ఆఫోన్‌లోకి వైరస్ చొరబడుతుంది. దీంతో ఫోన్ నియంత్రణ మొత్తం ఎక్కడో ఉన్న సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. సెల్‌ఫోన్‌లోని మెసేజ్‌లు, కాంటాక్ట నంబర్లు, గ్యాలరీలోని ఫోటోలు, వీడియోలు, ఫోన్‌లో భద్రపరచుకున్న డ్యాక్యూమెంట్లు ,ఇతర సమాచారం మొత్తాన్ని సైబర్‌నేరగాళ్లు ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వీలుకలుగుతుంది. ఒకవేళ ఏవైనా అభ్యంతరకరమైన ఫోటోలు, ఏకాంతంగా గడిపినప్పుడు తీసుకున్న ఫోటోలు, వీడియోలు ఉంటే వాటి ఆధారంగా బ్లాక్‌మెయిలింగ్‌కు దిగుతారు. బ్యాకులు, ఏటీఎం కార్డులకు సమాచారం ఉంటే ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో ఖాతాను లూటీ చేసేస్తారు. ఇటీవల కాలంలో పింక్ వాట్సాప్ అంటూ ఒక లింక్ వైరల్ అవుతుంది. చూసేందుకు అచ్చంగా వాట్సాప్ ఐకాన్ మాదిరిగానే ఉండటంతో కొంతమంది తెలియకుండానే లింక్‌ను క్లిక్ చేసేస్తున్నారు. వాట్సాప్ ఐకాన్‌రంగు మారకపోవడంతో అది ఫేక్ లింక్ అనుకుని తిరిగి తమ పనిలో నిమగ్నమై పోతున్నారు. కానీ ఆతర్వాత వారికి తెలియకుండానే వారి సెల్‌ఫోన్ నుంచి తమ కాంటాక్టు లిస్ట్ ఉన్నవారందరికీ వాట్సాప్‌లో అదే లింక్ షేర్ అయిపోతుంది. తన సెల్‌ఫోన్ నుంచి ఆమెసేజ్ వెళ్ళినట్లు క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప వారికి తెలియని పరిస్థితి ఎదురవుతుంది. నగరంలోని ఈతరహా మోసాలపై పోలీసులకు ఫిర్యాదు అందుతున్నాయి.

### అనవసర లింకులు ఓపెన్ చేయొద్దు ..

సెల్‌ఫోన్‌కు వచ్చే అవనవసర లింకులపై క్లిక్ చేయడం ప్రమాదం. సైబర్ నేరగాళ్లు కొత్తఎత్తులతో నిత్యం ప్రజలను మోసం చేయాలనే ప్రయత్నిస్తుంటారు. అందుకోసం ఖండాంతరాల్లో ఉంటూ కంప్యూటర్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుంటారు. కాబట్టి తమకు తెలియని వ్యక్తులు లేదా నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు, స్పామ్ మెసేజ్‌ల జోలికి వెళ్లకపోవడమే శ్రేయస్కరం. చాలామంది వాటిపై క్లిక్ చేసి ఏముందో చూద్దామనే భావనతో ఉంటున్నారు. దీనవల్ల సెల్‌ఫోన్‌లోని డేటా అవతలివారికి చేరడం తోపాటు సెల్‌ఫోన్ నియంత్రణ కూడా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లిపోతుంది.

## క్రీడలతోనే శారీరక ధారుడ్యం : సిపి ఆనంద్



**గోషామహాల్ జనవరి 20 ప్రభాతవార్త :** క్రీడలు, ఆటల తో శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారు అని భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనా నెహ్వాల్,పి.కష్యప్ ,కమిషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాదు సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు"హైదరాబాదు పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సైనా నెహ్వాల్ , పి.కష్యప్ భారత బ్యాట్ మెంట్ క్రీడాకారులు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. సివి ఆనంద్ సమక్షంలో పోలీసు క్రీడలను గోషా మహల్ పోలీసు స్టేడియంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌ను సైనా నెహ్వాల్ , పి.కష్యప్ భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు , సివి ఆనంద్ లు క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, అకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేయగా పోలీస్ క్రీడల జ్యోతి ప్రజ్వలన చేసి నారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఏర్పాటు చేసిన క్రీడలను, ఆటలను ప్రారంభించారు. సివి ఆనంద్ మాట్లాడుతూ... 2025 ఆన్యువల్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ను 14 కంటిన్జెంట్ లో 24 రకాల వివిధ క్రీడలు, ఆటలతో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడలు, ఆటలలో రాణిస్తున్న పోలీసులు సైనా నెహ్వాల్ , పి.కష్యప్ భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుల స్ఫూర్తితో నిలవాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ కోరారు. హైదరాబాద్ సిటీ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ లో 14 జట్లు పాల్గొనడం ఇదే మొదటిసారి. సిటీ పోలీసులోని అన్ని విభాగాల్లో నుంచి వీరు పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమానికి సైనా నెహ్వాల్, కశ్యప్ లకు ఆహ్వానం పలుకుతూ మరియు వారికి ధన్యవాదములు తెలిపారు . పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం జరుపాలి అని సూచించారు. స్పోర్ట్స్ లో పాల్గొనడం టైం వేస్ట్ అనుకోవద్దు అని అన్నారు. దీనివలన పోలీసులకు మోటివేషన్ తో పాటు వాళ్లలోని నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈసారి టీంలు ఎక్కువగా ఉండటం వల్ల 4 రోజులపాటు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.నేను కూడా ఒక స్పోర్ట్స్ మెన్. నేను బ్యాటింగ్ చేస్తే సెంచరీ కొట్టాల్సిందే, పరిగెడితే హండ్రెడ్ మీటర్స్ లో గోల్డ్ మెడల్ కొట్టాల్సిందే అనే పట్టుదలతో ఆడుతాను. ఆటల్లో నేను ఓడిపోతే ఆ రాత్రి నిద్ర పట్టదు అని కమిషనర్ తెలిపారు. పరుపల్లి కష్యప్ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగము చాలా టఫ్ తో కూడుకున్న ఉద్యోగము, మీరు ఆటల పోటీలలో పాల్గొనడము వలన మంచి ఆరోగ్యముగా, హుషారుగా ఉంటారు అని తెలిపారు. మీరు అందరు ఫిట్‌నెస్ మీద శ్రద్ద వహించగలరు అని కోరారు. సైనా నెహ్వాల్ మాట్లాడుతూ... నాకు స్పోర్ట్స్ లో ఎలాంటి ఆటలు అయినా చాలా ఇష్టం.నేను భారతదేశం తరుపున ఆడినప్పుడు చాలా గర్వాంగా ఉంటుంది అని తెలిపారు.

మన దేశంలో చాలా మంది టాలెంట్ ఉన్న వారు ఉన్నారు. ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలి మరియు ఫిట్‌గా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో .విక్రమ్ సింగ్ మాన్ ఐపిఎస్ అడిషినల్ సిపి లా అండ్ ఆర్డర్, పి.విశ్వ ప్రసాద్ ఐపిఎస్ అడిషినల్ సిపి ట్రాఫిక్, రక్షిత కృష్ణ మూర్తి ఐపిఎస్ డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, హైదరాబాదు, ఇతర విభాగము అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ ఆగ్రహం



**పంజగుట్ట,జనవరి 20 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లో జిహెచ్ఎంసికి చెందిన పార్కు స్థలం అన్యాక్రాంతం పై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేయర్ అన్యాక్రాంతం అయిన పార్కు స్థలాన్ని డిసి ప్రశాంతి, ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో గల పార్కు స్థలంలో బయట ఉన్న జిహెచ్ఎంసి బోర్డు ను ఓ ప్రైవేట్ వ్యక్తి తొలగించి అట్టి బోర్డును ఎవరికీ కనిపించకుండా పెట్టి జిహెచ్ఎంసి పార్కు స్థలంలో పైప్ లైన్ వేసి కూరగాయలు పండించుకుంటున్నట్లు పరిశీలినలో మేయర్ దృష్టికి వచ్చింది. పార్కు పక్క ప్లాట్ వ్యక్తి తన సరిహద్దులో పెద్ద ప్రహరీగోడ నిర్మించుకోవడంతో నిచ్చెన వేసుకొని పార్కులోకి దిగి ఖాళీ స్థలంలో కూరగాయలు పండించుకుంటున్నట్లు తెలిసింది. ప్రైవేటు వ్యక్తి పార్కు స్థలాన్ని ఆక్రమించుకొని కూరగాయలు పండించుకుంటున్న నేపథ్యంలో వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే చేసి పార్కు స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్, పార్కులోని కూరగాయల మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, జీహెచ్ఎంసీ బోర్డును యథావిధిగా ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు.అన్యాక్రాంతమైన సుమారు పదిహేను వేల కోట్ల రూపాయల విలువ గల భూమిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాపాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని గాని, ఖాళీ స్థలాలను కబ్జా/ఆక్రమించినా ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. క్రిమినల్ కేసులు పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్ వెంట డిసి ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్, సహాయ వైద్య ఆరోగ్య అధికారి భార్గవ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన పట్నం మహేందర్ రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న పట్నం మహేందర్ రెడ్డి

**నిజాంపేట్, జనవరి 20, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ సాబేర్ అలితో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా భవ్యాస్ ఆనందం అపార్ట్మెంట్స్ నుండి హిల్ కౌంటీ వరకు మూడు బిట్ల రోడ్ డివైడర్స్, హిల్ కౌంటీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు రెండు బిట్ల డివైడర్స్,15,16,20 డివిజన్ల పరిధిలో జయదీపిక నుండి పూజిత ఎంక్లేవ్ వరకు కుడి, ఎడమ వైపు సీసీ రోడ్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వద్ద బీటీ రోడ్, అండర్ మున్సిపల్ ఫండ్స్ ప్రగతి నగర్ మెయిన్ రోడ్ 2,3,4,5,6,22,23,24,25 డివిజన్ల సంబంధిత బీటీ రోడ్,2వ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ కమాన్ నుండి లోహిత అపార్ట్మెంట్ వయా శ్రీ కృష్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా అవసరాలు అనుగుణంగా చేపట్టే పలు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు,పాల్గొన్నారు.

## డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో రైల్వేలో భద్రత మరింత పటిష్టం



రైల్వే స్టేషన్‌లో కంట్రోల్ రూమ్‌లో సిసి కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

**కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త:** రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) భారతీయ రైల్వేల అంతటా భద్రతను ఆధునీకరించడం ద్వారా సంచలనాత్మక డిజిటల్ పరివర్తన ప్రయాణాన్ని ప్రారంభించిందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మతి బెనర్జీ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో తెలిపిన వివరాల ప్రకారం.. ఈ వ్యూహాత్మక చొరవ ప్రయాణీకుల భద్రత, కార్యాచరణ సామర్థం చురుకైన ముప్పు గుర్తింపుకు ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.భద్రతను మెరుగుపరచడానికి బిగ్ డేటా అనలిటిక్స్, బయోమెట్రిక్ ఆధారిత అతుకులు లేని కోచ్ ఎంట్రీని ఉపయోగించడం. ఫేషియల్ రికగ్నిషన్‌తో కూడిన సీసీటీవీ నిఘా, సరుకు రవాణా భద్రత కోసం జీపీఎస్ ఎనేబుల్డ్ ఎలక్ట్రానిక్ సీల్స్ కూడా అమలు చేయబడుతున్నాయని చెప్పారు. మొబైల్ అప్లికేషన్‌లు: రైల్ మదద్, మేరీ సహేలీ వంటి ప్రయాణీకుల కేంద్రీకృత యాప్‌లు సమస్యలకు త్వరిత పరిష్కారం, మహిళల భద్రతను అందిస్తాయి. సంగ్యాన్, చట్టపరమైన రిపోజిటరీ యాప్, అధికారుల కోసం నవీకరించబడిన చట్టపరమైన వనరులను అందిస్తుంది. విజయాలు: ఆర్‌పీఎఫ్ "ఆపరేషన్ నాన్హే ఫరిష్టే" కింద 84,000 మంది పిల్లలను రక్షించింది, బెంగళూరులో ఏఐతో నడిచే ముఖ గుర్తింపును ఉపయోగించి నేరస్థులను విజయవంతంగా పట్టుకుంది. అంతర్జాతీయ టిక్కెట్ టూటింగ్ సిండికేట్‌లు కూడా తటస్థీకరించబడ్డాయి. 2030 నాటికి, స్మార్ట్, సురక్షితమైన రైలు నెట్‌వర్క్‌ను రూపొందించడానికి అధునాతన ఏఐ, వ్యక్తిగతీకరించిన భద్రతను ఏకీకృతం చేయాలని ఆర్‌పీఎఫ్ లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు.

## ప్రారంభమైన ఆరవ ఎడిషన్ రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్- 2025




క్రీడలను ప్రారంభిస్తున్న సిపి సుధీర్ బాబు

**నేరేడ్‌మెట్, జనవరి 20 ప్రభాతవార్త :** క్రీడలు వ్యక్తుల మానసిక వికాసానికి, శారీరక వికాసానికి తోడ్పడుతాయని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం సరూర్ నగర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన ఆరవ రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగమని, వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, గరిష్ఠ శిక్షారేటు సాధిస్తూ గొప్పగా పని చేస్తున్నారని, వారికి విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పోలీసు సిబ్బంది జట్లు మాత్రమే కాక మినిస్టిరియల్ సిబ్బందికి కూడా ఒక ప్రత్యేక జట్టు ఉంటుందని, అన్ని జట్లూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఆటల్లో ఎటువంటి అవకతవకలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా పోటీలు నిర్వహిస్తామని, రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అన్ని పోలీసు విభాగాల సిబ్బంది మరియు మినిస్టీరియల్ సిబ్బంది కూడా ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎటిఎం కార్డులు దొంగిలించి నగదు దోపిడీ

### -బహదూర్‌పురాలో ముగ్గురు కేటుగాళ్ల అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** హైదరాబాద్లో దొంగలు రెచ్చిపోతున్నారు. ప్రజలు దృష్టి మళ్లించి ఏటీఎం కార్డులు దొంగిలించి నగదు దోచుకుంటున్న ముగ్గురు కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుంచి వివిధ బ్యాంకులకు సంబంధించిన ఏటీఎం కార్డులు, రూ.7.6 లక్షల నగదు, ఒక నకిలీ పోలీస్ ఐడీ కార్డను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఈమేరకు సోమవారం సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహర మీడియాతో మాట్లాడుతూ కేసు వివరాలు వెల్లడించారు. బహదూర్‌పురాలో డిసెంబర్ 22న ఒక మహిళ ఏటీఎంలో డబ్బులు విత్‌డ్రా చేస్తుండగా దృష్టి మళ్లించి నకిలీ ఏటీఎం కార్డు చేతిలో పెట్టి ఒరిజినల్ కార్డు తీసుకెళ్లి రూ. 2లక్షలు విత్అడ్రా చేశారని తెలిపారు. కేసు నమోదు చేసి అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ముగ్గురిని అరెస్ట్ చేయగా..మరో ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు.ఈ అంతరాష్ట్ర ముఠా సభ్యులు నాలుగు రాష్ట్రాల్లో ఇలాంటి తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు డీసీపీ చెప్పారు. నిందితుల టార్గెట్ అంతా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలే అన్నారు. ఏటీఎం సెంటర్స్ దగ్గర డబ్బులు డ్రా చేసే సమయంలో వారికి సహాయం చేస్తున్నట్టు నటించి డూప్లికేట్ కార్డు పెట్టి ఒరిజినల్ కార్డు తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో 18 కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. ఏటీఎం సెంటర్ల దగ్గర నగదు విత్‌డ్రాలు చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ స్నేహ మెహర పేర్కొన్నారు.

## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

### -రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ : మంత్రి పొన్నం ప్రభాకర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతన్న పొన్నం ప్రభాకర్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని, చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రేషనింగ్ అధికారి జిల్లా సరఫరా అధికారికి జోనల్ కమిషనర్లు, ఆయా ఉన్నతాధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్న వారితో పాటు ఇంటి స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రేషన్ కార్డులకు ఇప్పటి వరకు దరఖాస్తు చేయనివారు వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, వార్డు సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు గతంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అధికారులందరూ టీమ్‌గా పని చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవికిరణ్, అడిషనల్ కమిషనర్ అలివేలు మంగ తాయారు, శివ కుమార్ నాయుడు, సంబంధిత అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్‌లో పర్యటించిన ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్



సమస్యను తెలుసుకుంటున్న ఎంపి ఇటల, ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం జనవరి 20, ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రునగర్ కాలనీ, ఎన్ఎఫ్‌సీ కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టిఎస్ఎఐసీ మౌలాలికిసంబంధించిన మల్లాపూర్ గ్రామా సర్వే నెం 43, 44, 45 లో ఖాళీ స్థలాన్ని ఎంపీ ఇటల, ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఇట్టి ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్, పార్కును అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు స్థలంలో జీహెచ్ఎంసీ వారు గతంలో నిర్మించిన డ్రైనేజీ, సెప్టిక్ టాంకులు, ఆలయాలను పరిశీలించారు. ఎన్ఎఫ్‌సీ కంపెనీ వారు ఇట్టి ఖాళీ స్థలములో అభివృద్ధికి ఆటకం ఏర్పడుచున్న నేపథ్యంలో ఎన్ఎఫ్‌సీ కంపెనీ అధికారులతో ఎంపీ ఫోన్లో మాట్లాడారు. ఇట్టి స్థల సమస్యను పరిష్కరించి స్థానికులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని స్థానిక ప్రజలకు పార్లమెంట్ సభ్యులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నెహ్రు నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్, వీల్‌చైర్ పంపిణీ



కుట్టుమిషన్, వీల్‌చైర్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 20, ప్రభాతవార్త**

హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్‌లో నివసిస్తున్న జెట్టి కంసమ్మ అనే నిరుపేద మహిళకు వీల్ చైర్, అలాగే కుట్టు మిషన్ పని నేర్చుకుని మిషన్ కొనుక్కునే ఆర్థిక స్తోమత లేని మేరీ అనే మహిళకు కుట్టు మిషన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ధాతి రమేష్, షకీల్ మున్నా, వాలి నాగేశ్వరరావు, పి.సూరిబాబు, హోప్ ఆఫ్ హంగర్ సంస్థ టీమ్ మెంబెర్స్ ఆలేఖ్య, వెంకటేశ్వర రావు, మల్లీశ్వరి, రవికిరణ్, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

### బేగంపేట డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి



హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎండీ అశోక్‌రెడ్డిని కల్సి సమస్యలపై వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ టి.మహేశ్వరి.

**బేగంపేట జనవరి 20,ప్రభాతవార్త**

బేగంపేట డివిజన్ పరిధిలోని మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలంటూ సోమవారం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డిని కల్సిన బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఎంతో కాలంగా డివిజన్ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న మెట్రో వాటర్‌వర్క్స్ సీవరేజ్ బోర్డు సమస్యలు పరిష్కరించాలని,నిల్చిపోయిన సమస్యలను వెంటనే పూర్తి చేయాలని కోరారు.కొన్ని ప్రాంతాల్లో మ్యాన్ హోల్స్ కవర్లు దెబ్బతిని ఉన్నాయని,వాటిని వెంటనే మార్పించాలన్నారు.అలాగే డ్రైనేజీ లు పొంగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.స్పందించిన ఎండీ అశోక్ రెడ్డి త్వరలోనే బేగంపేట డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

### కార్పొరేటర్ హేమలతకు ఎమ్మెల్యే తలసాని పరామర్శ

**సికింద్రాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలతను మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. హేమలత సోదరుడు సత్యనారాయణ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ బన్సీలాల్‌పేటలోని బండమైసమ్మ నగర్‌లో గల దీ క్లాస్ లోని నివాసానికి వెళ్లి సత్యనారాయణ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కార్పొరేటర్ హేమలత, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న రామకృష్ణ తదితరులు

**కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ అన్నారు.బస్తీబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని వార్డ్ 7 ఎస్‌బీహెచ్ కాలని, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనిలో పర్యటించిన కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఉన్నా లేకపోయినా బిజెపి నాయకులు నిరంతరం ప్రజల మధ్యలో అంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో వార్డ్ 7 బిజెపి అధ్యక్షుడు పవన్ కుమార్, పూర్వ అధ్యక్షుడు ప్రశాంత్ ప్రభు, నాయకులు శ్రీధర్ రెడ్డి, మంజుల, విశ్వనాథ్ శేఖర్,నాగేందర్ నరసింహ, స్థానికులు అరవింద్, బ్బి బోస్, పెద్ద రాజు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త:**

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో అమీర్‌పేట మండల పరిధిలోని అమీర్‌పేట, సనత్ నగర్ డివిజన్లకు చెందిన 6 గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ క్రింద ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆడపడుచు పెండ్లికి ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆర్థికంగా చేయూత నివ్వాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ కార్యక్రమం ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, అమీర్‌పేట డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్, నాయకులు కూతురు నర్సింహ, బలరాం, జమీర్, మోహన్, రెవెన్యూ అధికారులు కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## హామీ నెరవేర్చిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**పంజగుట్ట, జనవరి 20 (ప్రభాతవార్త):**

గ్రేటర్ హైదరాబాద్ లో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మేయర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అనతి కాలంలోనే నెరవేర్చిన మేయర్. జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో ప్రజా సమస్యల తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేయాలనే సంకల్పంతో గత శనివారం మేయర్ స్థానిక కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జోనల్ కమిషనర్ ఇంజనీరింగ్, డిప్యూటీ కమిషనర్లతో కలిసి పలు కాలనీలలో పర్యటించినప్పుడు ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కారం చేసారు.వెంకటేశ్వర నగర్ వార్డులో గల ప్రతాప్ నగర్ లో బై లైన్ లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని కాలనీ వాసులు విన్నవించారు. రోడ్ల పరిస్థితిని స్వయంగా చూసిన మేయర్ మూడు రోజుల్లో అన్ని బై లైన్ లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని హామీ ఇవ్వడంతో అట్టి హామీని నెరవేర్చేందుకు సోమవారం ఉదయం మొత్తం రూ.ఎనభై నాలుగు లక్షల వ్యయంతో నలభై ఐదు లక్షల అంచనా వ్యయంతో, మరొకటి ముప్పయి తొమ్మిది లక్షల అంచనా వ్యయంతో) సుమారు ఏడు బై లైన్ లలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి లతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... తన డివిజన్ లో కన్నా వెంకటేశ్వర నగర్ డివిజన్ లో ఎక్కువ పనులు మంజూరయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఇచ్చిన ఆర్థిక ప్రోద్బలంతో నగరంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరాలని మేయర్ సూచించారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు జిహెచ్ఎంసి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రేటర్ పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించింది



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆదం సంతోష్‌కుమార్

**అడ్డగుట్ట, జనవరి 20 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుండడాన్ని ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వాన్నీ బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని అదం సంతోష్ మండిపడ్డారు. అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....సికింద్రాబాద్ నియోజకవర్గములో అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందే వరకు జారీ ప్రక్రియ కోనసాగుతుందన్నారు, ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులు యధాతథంగా కోనసాగుతాయి. రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు ఎంపిక వాటిని అందిస్తామని అదం సంతోష్ తెలిపారు. ప్రభుత్వం ఏడాదిలోపే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసింది అని పేర్కొన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పదేళ్ళలో చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదం భరత్ కుమార్, గంట రాజు సాగర్, జాఫ్ఫర్, కుమురమ్మ, బుషణం, సుదర్శన్, షకీల్ ఖాన్, యూసుఫ్, మంద సురేష్, అనంత కృష్ణ, సాయి చంద్, భూపతి హరిబుషణం, మంద ప్రభాకర్, శివ కుమార్, నాజర్, హామీర్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### హెచ్ఎంపివి వైరస్ పై పెరుగుతున్న ఆందోళన

**-భయాందోళనలు అవసరంలేదని వైద్య నిపుణుల సూచన ..**

**పంజగుట్ట, జనవరి 20 ప్రభాతవార్త :**

చైనా మరియు భారతదేశంతో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో నివేదించబడిన కేసుల పెరుగుదల కారణంగా హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ ఇటీవల దృష్టిని ఆకర్షించింది. ఈ వైరస్ ఫ్లూ లాంటి తేలికపాటి ఎగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. తెలంగాణలో మాత్రమే, ప్రధానంగా పిల్లలలో 11 కేసులు నమోదయ్యాయి.జీవీకె హెల్త్ హబ్‌లోని జనరల్ మెడిసిన్, డాక్టర్ శివ ప్రసాద్ సూరినేని ఈ కొత్త వైరస్ గురించి మాట్లాడుతూ... ఈ వైరస్ కొత్తది కాదు, కానీ మెరుగైన పరీక్షా పద్ధతుల కారణంగా దీనిని గుర్తించడం పెరుగుతోందన్నారు.. ఇది దగ్గు, తుమ్ములు , కలుషితమైన ఉపరితలాలను తాకడం ద్వారా వ్యాపిస్తుంది మరియు దాని లక్షణాలు జ్వరం, దగ్గు, ముక్కు దిబ్బడ తీవ్రమైన సందర్భాల్లో, న్యుమోనియా ఇతర శ్వాసకోశ వ్యాధులకు సాధారణం."గా కనిపిస్తాయని తెలిపారు. న్యుమోకాకస్ వంటి ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగా కాకుండా, ప్రస్తుతం దీని కి టీకా లేదు."మంచి వ్యక్తిగత పరిశుభ్రత, సోషల్ డిస్టెన్సింగ్, రద్దీగా ఉండే ప్రదేశాలను నివారించడం శీతాకాలం మరియు వసంతకాలం ప్రారంభంలో సురక్షితంగా ఉండటానికి ప్రభావవంతమైన మార్గాలుగా ఆయన సూచించారు.. ఇది కోవిడ్ చేసిన విధంగా మన జీవితాలను అంతరాయం కలిగించే వైరస్ కాదు. దాని ప్రభావాన్ని నిర్వహించడానికి అవగాహన , ప్రాథమిక జాగ్రత్తలు సరిపోతాయని ఆయన వివరించారు."

### సేవా కార్యక్రమాలకై ఎన్టీఆర్ ట్రస్ట్‌ను బలోపేతం చేద్దాం

**-టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌కుమార్‌గౌడ్

**ముషీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:**

రెండున్నర దశాబ్దాలుగా సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా ఆదుకొంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్‌కు విరాళాలు అందించి, బలోపేతం చేద్దామని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం వ్యవస్థాపకులు అయిన ఎన్టీఆర్ ఆలోచనలను, ఆదర్శాలను ప్రేరణగా తీసుకుని చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ పేరుతో ట్రస్ట్‌ను ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. ఆనాటి నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్త మార్పిడి, ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ద్వారా పేదలకు ఉచిత విద్య, స్వయం ఉపాధికై జీవనోపాధి కల్పించటం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, విపత్తు సమయాలలో ఆర్తులకు సహాయం, సేవలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించటం మనందరకీ గర్వకారణమని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమంలో పారదర్శకత ఉంటుందని, ట్రస్ట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరీదేవే స్వయంగా అన్ని కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉంటారు కాబట్టి దాతలు ఇచ్చే నిధులు దుర్వినియోగం కావని స్పష్టం చేశారు. తాను తన సొంత నిధుల నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ కోసం 2,11,116 (రెండు లక్షల పదకొండు వేల నూట పదహారు రూపాయలు) నారా భువనేశ్వరికి అందచేయటం జరిగిందని తెలిపారు.

### లక్ష డప్పులు ,వేల గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

**-ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు అశోక్**



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

**నిజాంపేట్, జనవరి 20, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రహాల వద్దకు 50 డప్పులతో ర్యాలీ తీసారు. నిజాంపేట్ పలు బస్తీల మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులతో నిజాంపేట్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్ వై అశోక్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సీనియర్ జర్నలిస్టు ముక్కెర్ల లాలయ్య, మహాజన వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కో కన్వీనర్ దప్పు రామస్వామి, మేకల నగేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అమలు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న యాత్రలను జిల్లాలలో మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మేకల నగేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి వందలాదిగా తరలి వస్తామని అన్నారు. కార్యక్రమంలో బుర్కి రాములు, సంజీ వ, చంద్రయ్య, యాదయ్య, బాలకృష్ణ, ప్రేమకుమార్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



ప్రజావాణిలో అధికారులతో మాట్లాడుతున్న సంఘం నాయకులు

**జీడిమెట్ల, జనవరి 20, ప్రభాతవార్త**

సూరారం కాలనీలోని ప్రభుత్వ భవనాన్ని ప్రైవేట్ కార్యక్రమాలకు వినియోగించకుండా దానిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానిక సంక్షేమ సంఘం నాయకులు అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ లోని ప్రజావాణిలోని అధికారులకు తెలియజేశారు.

### తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం : టిటిడి బోర్డు మెంబెర్ పనబాక లక్ష్మీ



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న పనబాక లక్ష్మీ

**నిజాంపేట్, జనవరి 20, ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో తొక్కిసలాటలో జరిగిన ఘటన దురదృష్టకరమని టిటిడి బోర్డు మెంబెర్ పనబాక లక్ష్మీ అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆ ఘటనపై మేము చాలా బాధపడుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు ఆదేశాల మేరకు మేము హైదరాబాద్ వచ్చామని, తొక్కిసలాటలో చనిపోయిన ఆరు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున నష్ట పరిహారం ఇచ్చామని తెలిపారు. 51 మంది గాయపడిన కుటుంబాలను కూడా పరామర్శించి చెక్కులను అందజేస్తామన్నారు. హైదరాబాద్ నిజాంపేట్‌లోని బండారి లేఔట్ లో ఉన్న సావిత్రి సాంబశివారెడ్డిలు ఇద్దరికి రూ. 2 లక్షల చొప్పున చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఇటువంటి పొరపాటు భవిష్యత్తులో జరగకుండా చూసుకుంటామని అన్నారు.

### రెడ్డి సంక్షేమ పొదుపు సంఘం నూతన కార్యవర్గం



రెడ్డి సంక్షేమ పొదుపు సంఘం నూతన కార్యవర్గం ప్రతినిధులు

**మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని టి.ఎన్.జి.ఓ.కాలనీ, మధుబన్ కాలనీ,పద్మశాలి పురం రెడ్డి సంక్షేమ పొదుపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షులుగా సి.బుచ్చిరెడ్డి,గౌరవ అధ్యక్షులుగా ఎ.సుఖేందర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఆర్.భూపతి రెడ్డి, సలహాదారులుగా ఎ.మీనా రెడ్డి, కోశాధికారిగా ఎం. నర్సింహారెడ్డి,ఉపాధ్యక్షులుగా కె.రాజవర్ధన్ రెడ్డి, ఎల్.వెంకటేశ్వరరెడ్డి, బి.గోవర్ధన్‌రెడ్డి,ఇ.పాండు రంగారెడ్డి, ఎం.క్రిష్టారెడ్డి,సి.రామక్రిష్టారెడ్డిలు ఎన్నికయ్యారు.

### తాగునీటి సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించండి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 20, ప్రభాతవార్త**

వేసవి కాలం రానున్న నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలతో పాటు పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలాగే పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగు నీరు కలిసి సరఫరా అవుతుందని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులను కోరారు. సోమవారం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎండి అశోక్ రెడ్డిని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కలిసి నియోజకవర్గంలోని సమస్యలను తెలియజేసి, బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కొంత మేరకు చేపట్టి మిగతా పనులను పెండింగులో పెట్టారనీ, వాటిని సత్వరం పూర్తి చేయాలని కోరారు. కూకట్పల్లి డివిజన్ జలమండలి అధికారులకు స్థానిక సమస్యలపై ఎక్కటికప్పుడు పిర్యాదు చేస్తున్నప్పటికీ నిధుల కొరతతో పనులు జరగడంలేదన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి పైప్లైన్ ఆధునీకరణ, రిజర్వాయర్ల నిర్మాణం వంటివి పూర్తి చేయడం జరిగిందన్నారు. జలమండలి ఎండీ ప్రత్యేక చొరవ తీసుకుని కూకట్పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించి వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్



నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మోండా డివిజన్‌లోని మహాత్మా గాంధీ హరిజన గిరిజన హౌసింగ్ కాలనీ, శివాజీ నగర్ మరియు దొక్కలమ్మ దొడ్డిలో పర్యటించి స్థానికులతో, వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.కాలనీలలో మొత్తం కలియతిరుగుతూ ఎమ్మెల్యే స్థానికులను పలకరించి, పలువురు చిరు వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలు, కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలో అంగన్ వాడీ భవనం లేదని, కమ్యూనిటి హాల్‌లో మరో అంతస్థు నిర్మిస్తే కాలనీలోని పేదలకు పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అయితే ఈ ప్రాంతంలో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ సమస్య ఉందని, గతంలో కన్నా ఇప్పుడు జనాభా బాగా పెరిగిపోయిన నేపథ్యంలో అందుకు తగ్గట్టు డ్రైనేజ్ వ్యవస్థ సరిపోవడం లేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. దీనికి సంబంధించి అక్కడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. తీసుకోవల్సిన చర్యల గురించి వారితో చర్చించారు. సమస్యలు తీర్చడం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించి మూడు కోట్ల నిధులు ఇప్పటికే మంజూరు అయ్యాయని, ఇంకా కూడా నిధులు అవసరమైతే తాను సంబంధిత శాఖ మంత్రులతో, అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం , బిజెపి కార్పొరేటర్ ఉన్న నేపథ్యంలో పార్టీల మధ్య సమన్వయం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యే తో పాటు జిహెచ్ఎంసి అస్సిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, వాటర్ వర్క్స్ ఏఇ మనోహర్, ఎలక్ట్రిక్ సబ్ ఇంజనీర్ కార్తీక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన సంతోష్ యాదవ్, సురవి శ్యాంసుందర్ రెడ్డి, అల్లాడి గౌరీ శంకర్, నంది కంటి రవి, బాబురావు ముదిరాజ్, అరవింద్ యాదవ్, డి బాబురావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మణికొండలో ఫిబ్రవరి 2 బాల్ బ్యాట్మెంటెన్ క్రీడలు ప్రారంభం



బాల్ బ్యాట్మెంటెన్ ఆట అల్కాపురి కాలనీ పార్కులో ఆడేందుకు అనుమతి ఇవ్వాలని మణికొండ కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్ నవీన్

**నార్సింగి, జనవరి 20 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి కాలనీ జయశంకర్‌పార్కు, మహాత్మాగాంధీ పార్కులో ఫిబ్రవరి రెండో తేదీన బాల్ బ్యాట్మెంటెన్ క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని కౌన్సిలర్ ఆలస్యం నవీన్ తెలిపారు. సోమవారం ఈ పార్కులో ఆడేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ కౌన్సిలర్, క్రీడా ప్రతినిధులు మణికొండ కమీషనర్ ప్రదీప్ కుమార్‌ను కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్‌లో జరిగిన టోర్నమెంట్ లో మణికొండ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారని వివరించారు. ఆ ఉత్సాహంతోనే వచ్చే నెల రెండో తేదీన క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో స్థానిక యువ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సత్తాను చాటుకోవాలని నవీన్ సూచించారు. క్రీడా పోటీల ద్వారా క్రీడాకారుల ప్రతిభ వెలికి వస్తుందని, అందుకే మన ప్రాంతంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందుకు మున్సిపల్ నుంచి అనుమతి ఇవ్వాలని కమీషనర్‌ను కోరామని వివరించారు. కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో మణికొండ బాల్ బ్యాట్మెంటెన్ ముఖ్య సలహాదారు అందె లక్ష్మణ్‌రావ్, అధ్యక్షులు ఆనంద్‌రావ్, ఉపాధ్యక్షులు బి. హరినాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం..

**యూసుఫ్‌గూడ, జనవరి 20 (ప్రభాతవార్త):**

కొద్దిరోజుల క్రితం, శివాజీ నగర్ లో ఆర్థిక ఇబ్బందులతో, ఆత్మహత్య చేసుకున్న, రమేష్ కుటుంబానికి, ఇద్దరు ఆడపిల్లలకు, ఒకొక్కరికి యాభైవేలు, ఇద్దరికీ కలిపి లక్ష రూపాయలు, ఆర్థిక సహాయం చేయడం జరిగింది, అయ్యప్ప సంక్షేమ సంఘం, ఆధ్వర్యంలో, సభ్యులక్క ఆర్థిక సహకారంతో, ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, సంఘం యొక్క అధ్యక్షులు, లైన్ కెల్లా వెంకట్రావు, ట్రెజర్ సిహెచ్ అనంత, సెక్రటరీ, జి సత్యనారాయణ, సభ్యులు వెంకటేష్ రాంబాబు, చేతుల మీదుగా అందజేయడం జరిగింది

### పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**దుండిగల్, జనవరి 20 ప్రభాతవార్త:**

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలం, కర్లపల్లి తాండాకు చెందిన బానోతు తిరుపతి (30)శారద దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మలోని నిరంజన్‌కాలనీలో నివాసం ఉంటున్నారు. తిరుపతి వాచ్‌మెన్‌గా పనిచేస్తుండా శారదా రోజువారీ కూలీపనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. సోమవారం మధ్యాహ్నం భార్యభర్తల మధ్య తగాదా చోటు చేసుకోవడంతో తిరుపతి ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడు. కాసేపటికి భార్యకు వీడియోకాల్ చేసి నేను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ఆందోళనకు గురైన శారదా అతన్ని వెతుక్కుంటూ వచ్చి చూడగా బావార్చి హోటల్ పక్కన ఖాళీ స్థలంలో తిరుపతి మృతిచెంది కనిపించాడు. మృతుడి వద్ద మోనోపోజ్ అనే పురుగుల మందు డబ్బా పడిఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

సంక్షిప్త NIT NO.684, 707, 873, 900, 969, 991/UBD/Sec-bad Zone/GHMC/2024-25 తేది: 06.01.2025. క్ర.సం.1. నిట్ నం.684, 707, 873, 900, 969/UB/GHMC/2024-25 2-నిట్ నెం. 991/UB/GHMC/2024-25. పనుల సంఖ్య: 1,2-5 పని, & 1 పని. అంచనా మొత్తం: (రూ.లక్షలలో): 1, 2-రూ.34.76, రూ.9.40. మొత్తం 6 పనులు : రూ.44.16. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం : 1. బిడ్ దాఖలుకు ప్రారంభ తేదీ, సమయం, ముగింపు తేదీ సమయం తేది: 21.01.2025 ఉ.11.30గం. తేది: 24.01.2025 ఉ.11.30గం. 2. బిడ్ దాఖలుకు ప్రారంభ తేదీ, సమయం, ముగింపు తేదీ సమయం తేది: 21.01.2025 ఉ.11.30గం. తేది: 27.01.2025 ఉ.11.30గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం. రెండిటికీ-డిప్యూటీ డైరెక్టర్, UBD, సికిందరాబాద్ జోన్, GHMC. సెల్ నెం. 9398036791. తదుపరి వివరాలు https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. డిప్యూటీ డైరెక్టర్ UBD, సికిందరాబాద్ జోన్/GHMC.

DIPR.NO.9384-PP/CL/ADVT/1/2024-25 తేది: 20.01.2025



**వార్త VAARTHA CLASSIFIEDS**

**LOST**

★ I, ASHI CHARAN S/o SURESH, Nizampet to Bachupally వెళ్లుతుంటే నా యొక్క SSC Marks Memo పోయింది. దొరికినవారు సంప్రదించండి. Phone: 9701275172. (Ro.No.064184)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

నిట్ నెం. 35. పనిపేరు : GHMC, రాజేంద్రనగర్ సర్కిల్-11లో RMC తో CC రోడ్ వేసే 1నం. పని కొరకు. అంచనా మొత్తం/ECV : రూ.7.90 లక్షలు. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది మరియు సమయం, తేది: 20.01.2025 మ.2.30గం. వద్ద. బిడ్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం, తేది: 23.01.2025 మ.2.45గం. వద్ద. EE/SE పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నెం.11, GHMC, సెల్ నెం. 9989930608. ఇ-మెయిల్ id-eec11.ghmc2@gmail.com.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI, (RJNR), GHMC.

DIPR.NO. 9346-PP/CL/ADVT/1/2024-25 తేది: 20.01.2025



**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR.**
**O.S.No. 777 OF 2024**

BETWEEN:
1. **Munagala Jyothi,** W/o. Late Madhusudhan Rao, aged about: 44 years, Occ: Home Maker
2. **Munagala Ujwal Rao,** S/o. Munagala Madhusudhan Rao, aged about: 24 years, Occ: Student
3. **Munagala Tejesh,** S/o. Munagala Madhusudhan Rao, aged about: 21 years, Occ: Student
All are R/o. Plot No. 207, Madhava Nagar, Byramalguda, Saroornagar Mandal, Ranga Reddy District. **...Plaintiffs**

AND

1. **The Tahasildhar,** Saroornagar, Ranga Reddy District.
2. **All concerned ...Defendants**
**Whom so it may concerned ....Defendant No2**

Please take notice that the above named Plaintiffs filed the above suit against the Defendants for Declaration of Legal Heir and successor of Deceased late LATE. **Munagala Madhusudhan Rao** in respect of the suit schedule property, All that the part and parcel of the Residential open house plot No. 206 and 207 (North part) measuring 250 sq.yards covered in Sy.No.8 situated at Karmanghat Village of Saroornagar revenue Mandal, R.R. District and Boundaries for Plot No.207 bounded by: North: Plot No.208, South: Plot No. 206 (part), East: Plot No. 194, West: 30 ft wide Road. Boundaries of the plot in 206: North: Plot No.207, South: Plot No. 206(Part), East: Plot No. 195, West: 30 ft wide road. The same is posted to **04-02-2025** for your appearance. If any of you have any objections, claim, title or interest over the suit schedule property you may appear before the above mentioned court on **04-02-2025 at 10:30 a.m.** either in person or through an Advocate, otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

//BY ORDER OF THE COURT//

**P. PRASAD RAO**
**Advocate**
H.No.5-98/1, St.No.11, Bhavani Nagar, DSNR, Hyderabad, **Cell: 7036634919**



**IN THE COURT OF THE HON'BLE Pr.JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR**
**O.S.NO. 959 OF 2024**

Between:
**Chettipally George Paul & another ...Plaintiffs**

AND

**The Abdullapurmet Tahasildar & Others ...Defendants**
To
**All concerned ...Defendants**

**NOTICE**

Please take notice that the above named plaintiffs filed suit for declaration to declare that the plaintiffs are the sole legal heirs of the deceased **Smt. LATE C. SUVARNA W/O. C. GEORGE PAUL,** she died on 09-07-2020 in respect of piece and parcel of open land bearing Plot No. 141 Western Part, admeasuring 191 Sq.Yards or equivalent to 159.69 Sq.Mtrs, in Sy.No 47 Part, situated at Surmaiguda Village, Hayath nagar Revenue Mandal, (Presently Abdullapurmet Mandal), under Laskerguda Grampanchayat, Ranga Reddy District, SRO Abdullapurmet, bounded as follows:
North : 30 ft. Wide Road, South : Plot No. 140, East : Plot No. 141 Eastern Part, West : Plot No. 139
Here in after called the suit scheduled property. The above suit is posted to **27-01-2025** for appearance. Any persons intend to oppose the claim of the plaintiffs are here by summoned to appear either in person or through an advocate with your defense. If any at **10:30 a.m.** on the above said date before the Hon'ble court, failing which the suit will be heard & decided exparte.

(By order of the Hon'ble court)

**Sd/- A. Ram Mohan**
**Advocate**
Vanasthalipuram Hyderabad -70.
**Cell NO. 9849853426**

## ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం
### : పాస్టర్ సామ్యూల్ బాబు



బేతనియా బాప్టిస్టు చర్చిలో కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ జాయ్ చరియన్, పాస్టర్లు సామ్యూల్ బాబు భైరపోగు, షీలా డోరతి భైరపోగు తదితరులు

**మలక్ పేట ,జనవరి 20, ప్రభాతవార్త :** ముసారాంబాగ్ కృష్ణ తులసి నగర్ లోని బేతనియ బాప్టిస్టు చర్చిలో చర్చి 19వ వార్షికోత్సవ వేడుకలను చర్చి పాస్టర్లు రెవరెండ్ సామ్యూల్ బాబు భైరపోగు, షీలా డోరతి భైరపోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చర్చి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా హైదరాబాద్ యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ రెవరెండ్ డాక్టర్ జాయ్ చరియన్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సర్వ మానవాళిని ఏసుప్రభువు రక్షిస్తున్నారని పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధనలు మంచి నడవడిక గురించి తెలియజేస్తాయన్నారు. ప్రజలు సోదర భావంతో, కలిసిమెలిసి ఐక్యమత్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలు సత్యమార్గాన్ని అనుసరించాలని పేర్కొన్నారు. అనంతరం వారు చర్చి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు. అదేవిధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేయడంతో పాటు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్ మోజస్, కిషోర్ బాబు, ప్రశాంత్, సత్యానందం, సుకుమార్, సుధీర్, ప్రియాంక, రమణ, లీన పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి : వైస్ చైర్మన్ శ్రీనివాస్



వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు తదితరులు

**మలక్ పేట ,జనవరి 20, ప్రభాతవార్త:** రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన కోట్ల శ్రీనివాస్‌ను పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కోట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్లకు తాము పండించిన సరుకులను విక్రయించడానికి తీసుకువచ్చే రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునికరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఇన్ స్పెక్టర్ నరేష్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, నార్కోటిక్స్ విభాగం అధికారులు తదితరులు

**మలక్ పేట జనవరి 20, ప్రభాతవార్త:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ పేర్కొన్నారు. మలక్ పేట పోలీసులు, నార్కోటిక్ విభాగం ఆధ్వర్యంలో మలక్ పేట లోని నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు ,మాదక ద్రవ్యాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావంతో తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. మత్తు పదార్థాలు వాడకం వల్ల వచ్చే అనర్థాల గురించి విద్యార్థులకువివరిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సంజీవరెడ్డి, నార్కోటిక్ విభాగం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న మునిపల్లె శ్రీనివాస్‌రావు



మునిపల్లె శ్రీనివాస్‌రావుకు డాక్టరేట్ అందజేస్తున్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, కుర్తాళ శ్రీసిద్ధేశ్వరీ పీఠ తెలంగాణ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్‌కు గౌరవ డాక్టరేట్ దక్కింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లో జరిగిన మా బువనేశ్వరి ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ బిరుదును కార్యక్రమంలో ప్రకటించి అవార్డును శ్రీనివాస్‌కు అందచేశారు. గత 2 దశాబ్దాలుగా మునిపల్లె శ్రీనివాస్ చేస్తున్న అన్నదాన సేవా, ఆధ్యాత్మిక సేవా, ఉచిత వివాహ సేవా తదితర సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మునిపల్లె శ్రీనివాస్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డు ఇవ్వడం తనలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి పేదలకు అండగా నిలుస్తామన్నారు.



స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన లోక్ మంథన్ సక్సెస్ మీట్‌లో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## శరవేగంగా మున్సిపాలిటీ అభివృద్ధి : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్ జనవరి 20,ప్రభాతవార్త :** తుర్కయాంజాల్ మున్సి పాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. పలు వార్డులలో 81 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు, రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రెడ్డి తో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, "ప్రతి వార్డ్ మరియు పట్టణం అభివృద్ధి చెందడమే నా ప్రాధాన్యత అన్నారు. తుర్కయాంజాల్ ప్రాంతం వేగవంత మైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్న నమ్మకంతో ఈ పనులను ప్రారంభిస్తున్నాం" అని పేర్కొన్నారు.మల్ రెడ్డి రాంరెడ్డి గారు మాట్లాడుతూ, "ఈ నిధులతో చేపట్టిన పనులు తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ప్రజలకు మౌలిక సదుపాయాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అన్నారు.శంకుస్థాపన వివరాల్లో భాగంగా, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం, మరియు పురపాలక సంఘ నూతన భవన నిర్మాణం కు శంకుస్థాపన, హెచ్ఎండబ్ల్యుఎస్ నిధుల తో వాటర్ ట్యాంక్ నిర్మాణం, చిల్డ్రెన్ పార్క్ ల నిర్మాణం మరియు ఇతర అభివృద్ధికి సంబందిచిన అంశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఫీజు చెల్లించలేదని పరీక్షకు అనుమతించని పాఠశాలపై చర్య తీసుకోవాలి : కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** ఫీజు చెల్లించలేదని విద్యార్థుల మనోభావాలు దెబ్బతినే విధంగా పరీక్ష రాయనీయకుండా బయట ఉంచిన పాఠశాలపై చర్యలు తీసుకోవాలని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. లింగోజిగూడ డివిజన్‌లోని పల్లవి అవేర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఫీజులు చెల్లించలేదని కొందరు విద్యార్థులను పరీక్షరాయనీయకుండా బయట నిలబెట్టారని తల్లిదండ్రులు కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఆయన అక్కడకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌తో మాట్లాడి ఎట్టకేలకు విద్యార్థులను పరీక్షకు అనుమతించేలా ఒప్పించారు. అనంతరం కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ కేవలం రూ.7వేలు ఫీజు చెల్లించలేదని విద్యార్థులను బయట నిలబెట్టారని, అయితే పాఠశాల యాజమన్యం గత 8 సంవత్సరాలుగా జిహెచ్ఎంసికి టాక్స్, ట్రేడ్ లైసెన్స్ కింద దాదాపు రూ.30 లక్షల వరకు బాకీ ఉందని, పాఠశాలకు ఫైర్ సేఫ్టీ అనుమతి లేదన్నారు. అధికారులు వెంటనే దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దెంది శశిధర్‌రెడ్డి, కందికంటి శ్రీధర్‌గౌడ్, రమేష్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, పి.శ్రీధర్‌గౌడ్, జూపల్లి ప్రవీణ్, సుధీర్‌రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్ డివిజన్లలో రూ.5.41 కోట్లతో అభివృద్ధి పనులు

### -శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎంపి, ఎమ్మెల్యేలు



అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టిన ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో రూ.5.41 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, స్థానిక మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కార్పొరేషన్‌లోని 23, 24, 25, 08, 27, 28, 36, 37, 44 డివిజన్లలో పర్యటించిన వారు మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, స్థానిక కార్పొరేటర్లతో కలిసి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని 9 డివిజన్లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం హర్షణీయమన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని డివిజన్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిపించామని వెల్లడించారు. గడచిన ఐదు సంవత్సరాల్లో మీర్‌పేట్ కార్పొరేషన్ ఎంతో ప్రగతి సాధించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు, అభివృద్ధి పనులు జరిగిన డివిజన్లకు సంబంధించిన స్థానిక కార్పొరేటర్లు కీసర జమునా కృష్ణారెడ్డి, తీగల మాధవి సాయినాథ్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి (బిజెపి ఫ్లోర్ లీడర్), కీసర హరినాథ్‌రెడ్డి, పసునూరి బిక్షపతిచారి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, మోదల బాలకృష్ణ సాగర్, ధరంకార్ జ్యోతి కిషోర్‌లతో పాటు ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీల సంక్షేమ సంఘాల వారు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాసర క్షేత్రంలో శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో మాసోత్సవ పూజలు



పురస్కారాలను అందజేస్తున్న దృశ్యం

**నేరేడ్‌మెట్, జనవరి 20 ప్రభాతవార్త :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసో త్సవ పూజలో నిర్వహించడం జరుగుతుందని శ్రీ నిర్మల సంధ్యా అంబిక నాథ శర్మ తెలిపారు. ఉదయం నుండి వైభవంగా దీపారాధన, కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమములో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన , నాట్య గురువులు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ దత్త కుచిపూడి అకాడమివ్యవస్థాపక అధ్యక్షులు , శ్రీ మతి స్నేహ రామ్ చందర్, శ్రీ సిద్ధింద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు గౌతమి, మహబూబ్ నగర్ వాస్తవ్యులు నాట్యం అకాడెమి వ్యవస్థాపక అధ్యక్షులు మౌనిక రెడ్డి శిష్య బృందం చేసిన నాట్య ప్రదర్శన శ్రోతలను ఆకట్టుకున్నది. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ ఫిబ్రవరి 5 ,6,7 తేదీలలో న బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ తృతీయ వార్షి కోత్సవము మరియు శ్రీ మేధా దక్షిణామూర్తి ప్రతిష్ఠ కార్యక్రమము సందర్భమూ గా భరత నాట్య, కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 23 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. హైదరాబాద్ వాస్తవ్యులు వెంకటేష్, చంద్రశేఖర్,మడిపల్లి యం. ప్రసాద్, కామర్సు లింగ మూర్తి, బాలాజ్ ,గాదె ప్రదీప్ గంగ దంపతులు, పాల్గొన్నారు.

## బాలాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షునిగా సత్యనారాయణ



సత్యనారాయణ కురుమకు ఎన్నిక ధృవ పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు సిద్దాల దశరథ కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం కురుమ

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా బాలాపూర్ గ్రామానికి చెందిన ఇక్కె సత్యనారాయణ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాలాపూర్‌లోని కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన మండల కురుమల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా కురుమ సంఘ అధ్యక్షుడు సిద్దాల దశరథ కురుమ, తెలంగాణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం కురుమల సమక్షంలో బాలాపూర్ మండల కురుమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ మేరకు అధ్యక్షునిగా ఇక్కె సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఆర్ల శంకర్ కురుమ, రావుల మల్లేష్ కురుమ, నారి సత్యనారాయణ కురుమ, గుండ్ల శ్రీశైలం కురుమ, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి మల్లికార్జున్ కురుమ, కార్యదర్శులుగా చినింగి రమేష్ కురుమ, ఇమ్మిడి బాబు కురుమ, ఇక్కె శ్రీనివాస్ కురుమ, దండు యాదగిరి కురుమ, జోరల ప్రభాకర్ కురుమ, దేవునూరి పూర్ణచందర్ కురుమ, కోశాధికారిగా సిద్దాల జగదీశ్ కురుమ, సలహాదారులుగా దడిగ అయిలయ్య కురుమ, కడారి పెద్దయ్య కురుమ, చిత్తాపురం సత్తయ్య కురుమ, మేకల బాబు కురుమ, గుండ్ల బీరప్ప కురుమ, గుండ్ల శ్రీనివాస్ కురుమ, బండారి కొమురేష్ కురుమ, కార్యవర్గ సభ్యులుగా గొరిగె శ్రీశైలం కురుమ, చిత్తాపురం బాబు కురుమ, ఆర్ల లక్ష్మయ్య కురుమ, దండ్ల మహేందర్ కురుమ, కడారి బిక్షపతి కురుమ, దడిగ మహేందర్ కురుమ, జెటట్ట జయపాల్ కురుమ, గౌర మురళి కురుమలు ఏకగ్రవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల పరిశీలకులైన సదానందం కురుమ, దశరథ కురుమలు బాలాపూర్ మండల కమిటీ ఎన్నిక ధృవ పత్రాన్ని అందజేశారు.

## జిల్లా టియుడబ్ల్యూజే మహాసభకు సన్నాహాలు



శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులను సన్మానిస్తున్న యూనియన్ ప్రతినిధులు

**ఎల్.బి.నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** టియూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా మహాసభను విజయవంతం చేసేందుకు పాత్రికేయులు పెద్దఎత్తున తరలిరావాలని టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిర్వహించాల్సిన రంగారెడ్డి జిల్లామహాసభ ఏర్పాట్లు, ఇతర విషయాలపై చర్చించడానికి సోమవారం ఎల్. బి.నగర్ చిత్ర లేఅవుట్‌లోని మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో యూనియన్ పటిష్టంగా ఉందన్నారు. పాత్రికేయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మఫసిల్ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కన్వీనర్గా నియామకమైన పేపర్ శ్రీనివాసులను యూనియన్ ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సలీంపాషా, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపర్తి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్, కోశాధికారి సంరెడ్డి శశిపాల్‌రెడ్డి, సభ్యులు శ్యామ్ కుమార్, అవంచ సురేందర్, జంగయ్య, రచ్చ శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన కాంగ్రెస్ నేతలు



కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** అమెరికాలో కాల్చివేసిన ఘటనలో నగరానికి చెందిన యువకుడు మృతి చెందడం పట్ల ఆ కుటుంబం దుక్క సాగరంలో మునిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో నివాసముండే చంద్రమౌళి కుమారుడు 2002లో ఎంఎస్ కోసం అమెరికా వెళ్ళాడు. కాగా ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న చంద్రమౌళి కుమారుడు రవితేజను నల్ల జాతికి చెందిన దుండగులు విచక్షణ రైతంగా కాల్చివేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలిసిన తల్లిదండ్రులు బంధువులు రోదిస్తున్నారు. సమాచారం తెలిసిన ఉపేందర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రవితేజ మృతదేహాన్ని నగరానికి తీసుకువచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. రవితేజ కుటుంబానికి తాము అండగా నిలుస్తామన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ



వీల్ చైర్ అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ వార్డు కార్యాలయంలో సోమవారంవికలాంగులకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో వీల్ చైర్స్, వినికిడి పరికరాలు, చేతి రిక్షా, వివిధ రకాల బెల్టులు, సపోర్టింగ్ స్టిక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అర్హులైన వారందరు జిహెచ్ఎంసి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసి శైలజ, డిపిఓ రత్నమాల, ఏఎంసి వాసిఫుద్దీన్, యుసిడి యాదయ్య, స్వప్న, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## బియన్‌రెడ్డి నగర్‌ను చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతాం
### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**వనస్థలిపురం జనవరి. 20.ప్రభాతవార్త.** బి.యన్ రెడ్డి నగర్‌ను చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ మొద్దు లచ్చి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ఎక్కడ చెత్తకుప్పలు అక్కడే పేరుకుపోవడంతో ప్రజలు రోగాల బారిన పడతారని కావున క్రమం తప్పకుండా కాలనీలో రోడ్లు శుభ్రపరచాలని, ఎప్పటికప్పుడు చెత్త కుప్పలను తొలగించాలని సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ యాదయ్య, శ్రీనీతి చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు

**హయత్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస పథకాల అమలుకోసం ఈనెల 21 నుంచి 24వ తేదీవరకు వార్డుల వారిగా లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు సభలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా వార్డులలో సభల నిర్వహణకు నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. 1,2,3,4,5,23 వార్డులకు నోడల్ అధికారిగా మున్సిపల్ మేనేజరు కిరణ్‌కుమార్ వ్యవహ రిస్తారని, 6 నుంచి 12వ వార్డు వరకు నోడల్ అధికారిగా డీఈఈ శివానందం, 13 నుంచి 18 వార్డువరకు సుమంత్‌కూర్, 19 నుంచి 22వరకు, 24 వార్డుకు నోడల్ అధికారిగా సీనియర్ అసిస్టెంట్ రమాదేవి, తారామతిపేట, బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాలకు మరో సీనియర్ అసిస్టెంట్ టి.అశోక్ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

### హయత్‌నగర్ మండలంలో...

హయత్‌నగర్ మండల పరిధిలోని ఆరు రెవెన్యూ గ్రామాలలో రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలను నిర్వహించనున్నట్లు హయత్‌నగర్ తహసీల్దార్ జానకి తెలిపారు. 21న ఉదయం 10.30 గంటల నుంచి బాగ్‌హయత్‌నగర్, అన్మగల్ హయత్‌నగర్, ఖల్సా హయత్‌నగర్‌లో, 22న ఉదయం 10.30 గంటల నుంచి సాహెబ్‌నగర్ కలాన్, సాహెబ్‌నగర్ కుర్దు, కల్వంచలో గ్రామసభలను నిర్వహిస్తామని వివరించారు. అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రూ. 5 లక్షలతో సిసి రోడ్డు పనులు



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**జవహర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ శివాజీ నగర్ లో 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు పనులను మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాసులు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేణు, బస్తీ నాయకులు, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి



సదస్సులో మాట్లాడుతున్న బదియుద్దిన్ అహ్మద్

**హయత్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** వినియోగదారులు హక్కుల పొందడంతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ బదియుద్దిన్ అహ్మద్ అన్నారు. వినియోగదారుల హక్కులు–బాధ్యతలు అనే అంశంపై సోమవారం హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ... వినియోగదారులు మోసపోతే వినియోగదారుల ఫోరంలో అభ్యర్థించి పరిష్కారానికి పొందవచ్చని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సురేష్‌బాబు, కళాశాల ఫోరం సమన్వయకర్త డా.సుబ్రమణ్యంలు వినియోగదారుల చట్టం–2019 గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డా.పి.రమాదేవి, డా.శారదాదేవి, డా.సత్యనారాయణ, ఎన్.బాల తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులు : రజితరెడ్డి



ఉప్పల్ కురుమనగర్‌లో రేషన్‌కార్డుల సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ కురుమనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. కొత్త రేషన్‌కార్డుల సర్వేను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులైన వారికి కార్డులు అందజేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని, ఎంపికలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు. ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే వార్డు సమావేశాల్లో కొత్త వారు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్‌కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు దుర్గం నవీన్‌యాదవ్, టి.శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌కుమార్, స్వామి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, నల్ల ప్రభాకర్‌రెడ్డి, గోవింద్, సందీప్‌గౌడ్, రాఘవేంద్ర, అండాలు, భాస్కర్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, హనుమంతు, మదన్‌గౌడ్, రవి, రాజు, శ్రీనివాస్, కిష్టర్, సుధాకర్, పి.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

### చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ అవిష్కరణ

**ఉప్పల్, జనవరి 20 ప్రభాతవార్త :** చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం మున్నూరు కాపు సంఘం సీనియర్ నేత జల్లి మోహన్ నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు అర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సంఘం బలోపేతానికి తవంతు కృషి చేస్తానని, అన్ని విధాలుగా సహయ సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పలుగుల యాదగిరి, ఉపాధ్యక్షుడు నాగుల నరసింహా, దుబ్బని నవీన్, ప్రధాన కార్యదర్శి పర్వతం వెంకటేష్, కోశాధికారి నరేష్‌కుమార్, మెట్టె పున్నం రాజ్, జల్లి ప్రశాంత్, జల్లి భరత్, తోట సమ్మయ్య, సంఘం నేతలు పాల్గొన్నారు.

## రామంతాపూర్ ముదిరాజ్ సంఘం క్యాలెండర్ అవిష్కరణ



రామంతాపూర్ ముదిరాజ్ సంఘం క్యాలెండర్ అవిష్కరిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, జనవరి 20 ప్రభాతవార్త :** రామంతాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులకు అన్ని విధాలుగా చేయూత అందిస్తామని తెలిపారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దీటి మల్లయ్య, శంకరయ్య, బి.శ్రీశైలం, రాజు, శ్రీనివాస్, మోహన్,విజయ్‌కుమార్, సంఘం నేతలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన బడంగ్‌పేట్ మేయర్



డివిజన్‌లో పర్యటిస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 19వ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌళిక సదుపాయాలను కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కాలనీవాసులు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలనార్థం పర్యటనకు వచ్చిన మేయర్‌కు స్వాగతం పలికిన మహిళలు, కాలనీవాసులు ఆమెను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, కిరణ్, శివకుమార్‌రెడ్డి, శ్రీనివాస్, విజయ్ యాదవ్, అనిల్, గ్యార శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పలువురు మహిళలు పాల్గొన్నారు.



నాచారం భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, కార్యదర్శి కంచర్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.